క్లుప్తంగా

జెడ్పీటీసీ పరామర్శ



బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందజేస్తున్న జెడ్పీటీసీ

కడ్తాల్: మండలంలోని ఎక్వాయిపల్లి గ్రామానికి చెందిన కుమార్ బుధవారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతిచెందాడు. ఈ మేరకు గురువారం మృతుడి కుటుంబాన్ని జెడ్పీటీసీ దశరథ్‌నాయక్ పరామర్శించారు. కుమార్ మృతదేహానికి నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబానికి రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా రూ.5 వేలు ఆర్థిక సాయం అందజేశారు. ప్రభుత్వ పరంగా సాయం అందేలా కృషి చేస్తానని భరోసా ఇచ్చారు. పరామర్శించిన వారిలో సింగిల్‌విండో చైర్మన్ వెంకటేశ్‌గుప్తా, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు పరమేశ్, రైతుబంధు మండల కోఆర్డినేటర్ వీరయ్య, ఎంపీటీసీలు గోపాల్, మంజుల, సర్పంచ్ సులోచన, నాయకులు సాయిలు, చంద్రమౌళి, మహేశ్, సాయిలు, శ్రీకాంత్, సతీశ్, రామకృష్ణ ఉన్నారు.

పేద విద్యార్థుల చదువుకు సహకరించాలి



విద్యార్థులకు బ్యాంకు పాస్‌బుక్స్ అందజేస్తున్న మేనేజర్ నరేందర్ తదితరులు

ఇబ్రహీంపట్నం రూరల్: పేద విద్యార్థుల చదువుకు ప్రతిఒక్కరూ సహకరించాలని ఆదిబట్ల ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు పరమేష్ కోరారు. గురువారం ఆదిబట్ల మున్సిపాలిటీలోని కెనరా బ్యాంకు అధికారులకు 5 నుండి 10వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులకు ఉచితంగా బ్యాంకు ఖాతాలు తెరిచి, పాసుబుక్, ఏటీఎం కార్డులను అందజేశారు. ఐదు నుంచి ఏడవ తరగతి చదువుతున్న విద్యార్థులకు రూ.2,500 వేలు.. 8వ తరగతి నుంచి 10వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులకు రూ.5 వేలు కెనరా విద్యాజ్యోతి స్కాలర్‌షిప్ అందజేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు మేనేజర్ నరేందర్, సిబ్బంది శ్రీనివాస్, పాఠశాల ఉపాధ్యాయులు బబ్లీ, విజయలక్ష్మి, బుచ్చయ్య, అశోక్, జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

ల్యాబ్ ఏర్పాటు అభినందనీయం



కంప్యూటర్ ల్యాబ్‌ను ప్రారంభిస్తున్న కౌన్సిలర్ తదితరులు

తుర్కయంజాల్: ప్రభుత్వ పాఠశాలలో కంప్యూటర్ ల్యాబ్ ఏర్పాటుకు స్వచ్ఛందంగా ముందుకురావడం అభినందనీయమని పురపాలక సంఘం పరిధిలోని 10వ వార్డు కౌన్సిలర్ అనురాధ అన్నారు. గురువారం రాగన్నగూడలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో షైన్ ఎన్‌జీఓ, స్టార్స్ గ్లోబల్ ప్రైవేట్ లిమిటెడ్ సంయుక్తంగా ఏర్పాటు చేసిన కంప్యూటర్ ల్యాబ్‌ను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా అనురాధ మాట్లాడుతూ పైలట్ ప్రాజెక్ట్‌గా పాఠశాలను ఎంపిక చేసి, విద్యార్థులకు నాణ్యమైన కంప్యూటర్ విద్యను అందించడం మంచి పరిణామమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో షైన్ వ్యవస్థాపకురాలు పరమేశ్వరి, స్టార్స్ సంస్థ ప్రతినిధులు టీం బెట్టీ, రఫేల్, విజయ్ యాదవ్, విజయ్ కుమార్, కల్పన పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యం

యాచారం: వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా కృషి చేయాలని మండల పరిషత్ ఉపాధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి పిలుపునిచ్చారు. గురువారం గునుగల్ గ్రామంలో పార్టీ ముఖ్యుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో బీజేపీ, బీఆర్‌ఎస్‌లను ప్రజలు నమ్మడం లేదని అన్నారు. ఎప్పుడు ఎన్నికలు వచ్చినా కాంగ్రెస్ గెలుస్తుందని, పలు సర్వేలు వెల్లడిస్తున్నాయని తెలిపారు. బీఆర్‌ఎస్ పార్టీ విధానాలపై రాజీలేని పోరాటం చేయాల్సిన అవసరం ఉందన్నారు. తుక్కుగూడలో ఈ నెల 17న నిర్వహించనున్న విజయభేరి సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో నాయకులు యాదయ్య, రవి, ప్రశాంత్‌రెడ్డి పాల్గొన్నారు.

ఆర్టీసీ ఉద్యోగుల సంబురాలు

ఆమనగల్లు: తెలంగాణ ఆర్టీసీ విలీనం బిల్లును గవర్నర్ తమిళిసై ఆమోదించడంతో ఆమనగల్లు పట్టణంలో ఆర్టీసీ ఉద్యోగులు సంబురాలు జరుపుకున్నారు. బస్టాండ్ ఆవరణలో ఉద్యోగులు పెద్ద ఎత్తున బాణసంచా కాల్చారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ ఉద్యోగులు జగదీశ్వర్, నర్సింహా, మహేశ్, యాదయ్య, వెంకటయ్య, అమీర్‌ఖాన్ పాల్గొన్నారు.



ఇబ్రహీంపట్నం: కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న బీజేపీ నాయకులు



మంచాలలో..



యాచారంలో..



ఆదిబట్లలో

హామీల అమలులో విఫలం

కేంద్ర మంత్రి, బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు కిషన్ రెడ్డి చేపట్టిన ఉపవాస దీక్షను పోలీసులు భగ్నం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం గత 9 ఏళ్లుగా ఉద్యోగాలు కల్పించకపోవడంతో యువతకు అన్యాయం జరిగిందంటూ కిషన్‌రెడ్డి ఇందిరాపార్క్ ధర్నా చౌక్ వద్ద 24గంటల దీక్షను బుధవారం ఉదయం చేపట్టారు. అయితే ఆయన దీక్షకు సాయంత్రం 6 గంటల వరకే పర్మిషన్ ఉందంటూ ఆయనను పోలీసులు అదుపులోకి తీసుకుని బీజేపీ కార్యాలయంలో వదలిపెట్టారు. దీంతో బీజేపీ కార్యాలయంలోనే దీక్షను కొనసాగించారు. 24 గంటల తర్వాత గురువారం ఉదయం కిషన్‌రెడ్డి దీక్ష విరమించారు. దీక్షను పోలీసులు భగ్నం చేయడంతో ఆ పార్టీ నేతలు రాష్ట్రవ్యాప్తంగా సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మలను దహనం చేశారు. ఈ సందర్భంగా కాషాయ నేతలు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ హామీల అమలులో విఫలమయ్యారని మండిపడ్డారు.

ఆర్థిక సాయం

యాచారం: ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స పొంది, బిల్లు చెల్లించే స్తోమతలేని కుటుంబాన్ని ఎంపీటీసీ సభ్యురాలు జ్యోతి నాయక్ ఆదుకున్నారు. ఇటీవల మంతన్‌గౌరెల్లి గ్రామానికి చెందిన రమావత్ వీధి కుక్కల దాడిలో తీవ్రంగా గాయపడింది. హైదరాబాద్‌లోని ఓ ఆస్పత్రి చికిత్స తీసుకుంది. ఆస్పత్రి బి ల్లు మొత్తం రూ. 1.80 వేలు అయింది. అయితే ఆస్పత్రి యాజమాన్యంతో మాట్లాడి బిల్లును రూ. 65 వేలకు జ్యోతి తగ్గించారు. ఈ మొత్తంలో తనవ ంతుగా రూ. 20 వేలు అందజేశారు. మిగతా డబ్బులను దాతల ద్వారా సేకరించి గురువారం ఆస్పత్రి నుంచి బాధితురాలను డిచ్చార్జ్ చేయించారు.

ఉపాధ్యాయులకు సన్మానం

ఇబ్రహీంపట్నం: హిందీ దివస్‌ను పురస్కరించుకోని పీఆర్టీయూ ఆధ్వర్యంలో గురువారం ఇబ్రహీంపట్నంలో హిందీ భాషా ఉపాధ్యాయులను సన్మానించారు. మండల పరిధిలో ఆయా పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులను శాలువ కప్పి పీఆర్టీయూ మండల అధ్యక్షుడు పరమేష్ సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు దీక్షితులు, సతీశ్, కిషన్, ఆనంద్‌కుమార్, ఇందిరా పాల్గొన్నారు.

జైపాల్‌యాదవ్ గెలుపు కష్టమే!

- బీఆర్‌ఎస్‌కు ఆదరణ
- అభ్యర్థిపై వ్యతిరేకత
- నియోజకవర్గంలో అభివృద్ధి శూన్యం
- ఎంపీపీ అనిత



ఆమనగల్లులో మాట్లాడుతున్న ఎంపీపీ అనిత

ఆమనగల్లు: కల్వకుర్తి అసెంబ్లీ నియోజకవర్గంలో బీఆర్‌ఎస్ పార్టీకి ప్రజల్లో ఆదరణ ఉందని, కానీ ఎమ్మెల్యే అభ్యర్థి జైపాల్‌యాదవ్‌పై తీవ్ర వ్యతిరేకత ఉందని ఆమనగల్లు ఎంపీపీ అనిత అన్నారు. కల్వకుర్తి బీఆర్‌ఎస్ అభ్యర్థిత్వంపై అధిష్టానం పునరాలోచన చేయాలని కోరారు. ఆమనగల్లు పట్టణంలో గురువారం విలేకరుల సమావేశంలో అనిత మాట్లాడుతూ ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో అన్ని అసెంబ్లీ నియోజకవర్గాలు అభివృద్ధిలో ముందుంటే కల్వకుర్తి నియోజకవర్గంలో అభివృద్ధి కనిపించడం లేదని విమర్శించారు. జైపాల్‌యాదవ్ వల్లే నియోజకవర్గం వెనుకబడిపోయిందని ఆరోపించారు. ఆమనగల్లులో ప్రభుత్వం గిరిజన భవనం నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తే శిలాఫలకానికే పరిమితమైందన్నారు. మేడిగడ్డ నుంచి శంకరకొండతండా రోడ్డులో బ్రిడ్జి నిర్మాణానికి రూ.3.10 కోట్లతో ఏడాదిక్రితం పనులు ప్రారంభించారని ఇంతవరకు ఒక్కశాతం పనికూడా కాలేదని విమర్శించారు. సమావేశంలో బీఆర్‌ఎస్ నాయకులు శ్రీను, శివలింగం, పరమేశ్, వెంకటయ్య, కృష్ణారెడ్డి, శేఖర్, నరేశ్, ప్రభాకర్, విజయ్‌రాథోడ్ తదితరులు పాల్గొన్నారు.

యువతకు ఉజ్వల భవిత

- నియోజకవర్గంలో ఉపాధి, ఉద్యోగ అవకాశాలు
- రహదారుల విస్తరణతో పెరిగిన భూముల ధరలు
- అభివృద్ధి పథంలో 'పట్నం'
- ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి



చర్లపటేల్‌గూడలో మాట్లాడుతున్న మంచిరెడ్డి కిషన్‌రెడ్డి

ఇబ్రహీంపట్నం: ఫాక్స్ కాన్ కంపెనీ ఏర్పాటుతో నియోజకవర్గంలోని యువతకు పెద్దఎత్తున ఉపాధి ఉద్యోగావకాశాలు వస్తాయని ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి తెలిపారు. ఇబ్రహీంపట్నం మండలంలోని చర్లపటేల్‌గూడ, తుర్కగూడ, కర్ణంగూడ గ్రామాల్లో 1.15 కోట్ల సీసీ రోడ్లు, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ, మహిళా, యువజన సంఘాల భవనాల పనులకు శంకుస్థాపన, కొన్ని భవనాలను గురువారం ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా చర్లపటేల్‌గూడలో జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ కొంగరకలాన్ కలెక్టరేట్ సమీపంలో ఫాక్స్ కాన్ కంపెనీ పనులు శరవేగంగా జరుగుతున్నట్లు తెలిపారు. ఎంకేఆర్ ఫౌండేషన్ ద్వారా యువతకు ప్రత్యేక శిక్షణ ఇచ్చి, కంపెనీలో ఉద్యోగావకాశాలు కల్పించనున్నట్లు తెలిపారు. సుమారు 20 వేల మందికిపైగా ఉద్యోగాలు రానున్నట్లు వెల్లడించారు. గ్రామీణ ప్రాంతాలను కలుపుతూ రహదారులను విస్తరించడంతో ఈ ప్రాంతంలోని భూముల ధరలు కూడ పెరిగాయన్నారు. దీంతో రైతులకు ఎంతో లబ్ధిచేకూరిందన్నారు. ప్రజాసంక్షేమం, అభివృద్ధి తదితర రంగాలల్లో నియోజకవర్గం జిల్లాలోనే ముందుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వెంకటరమణారెడ్డి, ఎంపీపీ కృపేశ్, జెడ్పీటీసీ మహిపాల్, వైస్ ఎంపీపీ ప్రతాప్‌రెడ్డి, సర్పంచ్‌ల సంఘం జిల్లా అధ్యక్షుడు రాంరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ చంద్రయ్య, ఎంపీటీసీ ఫోరం మండల అధ్యక్షుడు భరత్‌రెడ్డి, సర్పంచ్‌లు గీతారాంరెడ్డి, కవిత, బీఆర్‌ఎస్ నాయకులు బుగ్గరాములు, రాజు తదితరులు పాల్గొన్నారు.

ఇళ్ల నిర్మాణాలకు 'ఉప్పల' చేయూత

కడ్తాల్: మండలంలోని రావిచేడ్ గ్రామానికి చెందిన బాల్‌రాజ్, గౌస్ ఆర్థిక వనరుల లేమితో ఇళ్ల నిర్మాణాలు మధ్యలోనే ఆగిపోయాయి. విషయం తెలుసుకున్న ఉప్పల చారిటబుల్ ట్రస్ చైర్మన్, జెడ్పీటీసీ ఉప్పల వెంకటేశ్ బాధితులకు సాయం అందించేందుకు ముందుకు వచ్చారు. గురువారం ఉచితంగా సిమెంట్‌ను అందజేశారు. సాయ మందించిన ట్రస్ట్ చైర్మన్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కోఆప్షన్ సభ్యుడు ఇమ్రాన్, మాజీ ఎంపీటీసీ రంగయ్య, నాయకులు రవికుమార్, రమేశ్, ఆంజనేయులు, తిరపతినాయక్. శేఖర్, మహేశ్, దాస్, మోబిన్, రాజు ఉన్నారు.



సిమెంట్ అందజేస్తున్న చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు

ఆర్థిక సాయం

తలకొండపల్లి: మండలంలోని చుక్కాపూర్‌కు చెందిన కమలమ్మ ఇటీవల మృతి చెందింది. గురువారం సర్పంచ్ కిష్టమ్మ, మాజీ ఎంపీటీసీ యాదయ్య మృతురాలి కుటుంబసభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా జెడ్పీటీసీ ఉప్పల వెంకటేష్ అందించిన రూ.3,000, వ్యక్తిగతంగా వారు రూ.1,000 మొత్తం రూ.4,000 వేలు బాధితులకు అందజేశారు. కార్యక్రమంలో దాసరి యాదయ్య, కవిత, రాఘవేందర్, బుజ్జయ్య, నరసింహ, కుమార్, మల్లాచారి, మనీశ్, వేంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

గట్టుఇప్పలపల్లిలో....

గట్టుఇప్పలపల్లిలో జంగమ్మ (59) మృతి చెందింది. బీఆర్‌ఎస్ సీనియర్ నాయకుడు రేణురెడ్డి మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం బాధిత కుటుంబానికి రూ. 3,000 ఆర్థిక సహాయం అందజేశారు.

ఆలయ నిర్మాణానికి సహకారం

ఆమనగల్లు: మాడ్గుల మండలంలోని అందుగుల గ్రామంలో గౌడసంఘం ఆధ్వర్యంలో నిర్మిస్తున్న కాటమయ్య ఆలయ నిర్మాణానికి ఉప్పల్ చారిటబుల్ ట్రస్టు సహకారం అందజేసింది. నిర్మాణానికి సాయం అందించాలని ఇటీవల ఉప్పల చారిటబుల్ ట్రస్టు చైర్మన్, జెడ్పీటీసీ ఉప్పల వెంకటేశ్‌ను అందుగుల గ్రామానికి చెందిన సింగిల్‌విండో డైరెక్టర్ జగన్‌గౌడ్, నాయకుడు శ్రీను అభ్యర్థించారు. దీంతో ఆలయ నిర్మాణానికి అవసరమైన సామగ్రిని గురువారం ఉప్పల చారిటబుల్ ట్రస్టు అందజేసింది. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు వెంకటయ్యగౌడ్, శేఖర్‌గౌడ్, రమేశ్‌గౌడ్, పుల్లయ్య, కొండల్, శ్రీశైలం, దశరథ్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీలపై నిర్బంధం తగదు



అంగన్‌వాడీలను ఉద్దేశించి మాట్లాడుతున్న కవిత

ఇబ్రహీంపట్నం: అంగన్‌వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించే వరకు సమ్మె ఆపే ప్రసక్తే లేదని ఆ సంఘం జిల్లా అధ్యక్షురాలు స్వప్న, సీఐటీయూ జిల్లా నాయకులు కృష్ణ, చందునాయక్‌లు స్పష్టం చేశారు. జాయింట్ యాక్షన్ కమిటీ పిలుపు మేరకు గురువారం ఇబ్రహీంపట్నంలోని సీడీపీఓ కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్‌వాడీ ఉద్యోగాలను పర్మినెంట్ చేయాలని, కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ, అంగన్‌వాడీ యూనియన్ నాయకులు యాదగిరి, బాలమణి, పద్మ, బేబీ, సౌభాగ్య, అండాలు, ప్రేమలత పాల్గొన్నారు.

ఆమనగల్లులో..

ఆమనగల్లు: అంగన్‌వాడీ కార్యకర్తలపై ప్రభుత్వ నిర్బంధాన్ని ఆపాలని అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి కవిత డిమాండ్ చేశారు. వారి న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని కోరారు. ఆమనగల్లు పట్టణంలోని ఐసీడీఎస్ సీడీపీఓ కార్యాలయం ఎదుట గురువారం అంగన్‌వాడీల నిరవధిక సమ్మెలో భాగంగా ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ అంగన్‌వాడీ కార్యకర్తలకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని అందరినీ రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కారం కోసం పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యుడు కురుమయ్య, ప్రజాసంఘాల నాయకుడు వెంకటయ్య, అంగన్‌వాడీ యూనియన్ ప్రాజెక్టు అధ్యక్షురాలు యాదమ్మ, ప్రధాన కార్యదర్శి సుగుణమ్మ, కోశాధికారి అనసూయమ్మ, కార్యకర్తలు పద్మమ్మ, సునీత, సుజాత, రాజ్యలక్ష్మి, అలివేలు, సంధ్య, సరోజ, పద్మ తదితరులు పాల్గొన్నారు.

చదువుకు పేదరికం అడ్డుకాదు



సింధుకు ఆర్థిక సాయం అందజేస్తున్న రాజు

ఇబ్రహీంపట్నం: చదువుకు పేదరికం అడ్డుకాదని ఇబ్రహీంపట్నం నియోజకవర్గ బీఆర్‌ఎస్ అధ్యక్షుడు రాజు అన్నారు. ప్రతిభ కలిగిన పేద విద్యార్థులకు ప్రతిఒక్కరూ చేయూతనందించి ప్రోత్సహించాలని కోరారు. మంచాల మండలం ఆరుట్ల గ్రామానికి చెందిన సత్యనారాయణ కుమార్తె సింధు ఎంబీబీఎస్‌లో సీటు సాధించింది. అయితే ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న విద్యార్థినికి గురువారం రాజు రూ. 25 వేలు ఆర్థిక సాయాన్ని అందజేశారు. 2021లో ఆరుట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతిలో టాపర్‌గా నిలిచి, నీట్‌లో ఎంబీబీఎస్ సీటు సాధించిన ఆమెను అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సింధును విద్యార్థులందరూ ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వీరేశ్, మహేష్‌చారి, కరుణాకర్, సురేశ్, త్రిలోక్, శివ, జైపాల్, కిషోర్, ప్రసాద్, మనీకుమార్‌లు పాల్గొన్నారు.

తలకొండపల్లి: నిరుపేదల విద్యార్థుల చదువులకు కాంగ్రెస్ సీనియర్ నేత, ఐక్యతా ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి చేయూత నందిస్తున్నాడు. మండల పరిధిలోని రాంపూర్ గ్రామానికి చెందిన రాధిక అనే విద్యార్థిని ఆర్థిక పరిస్థితుల కారణంగా ఇబ్బందులు పడుతోంది. విద్యాభ్యాసాన్ని కొనసాగించేందుకు ఆదుకోవాలని రాఘవేందర్‌రెడ్డిని కోరింది. స్పందించిన ఆయన గురువారం రూ. 10,000 చెక్‌ను విద్యార్థినికి అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు వినతి

ఆమనగల్లు: విద్యాశాఖలో పనిచేస్తున్న సమగ్ర శిక్షా ఉద్యోగుల న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్‌ను సమగ్ర శిక్షా ఉద్యోగులు అభ్యర్థించారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గురువారం సమగ్ర శిక్షా ఉద్యోగుల సంఘం రంగారెడ్డి జిల్లా కోశాధికారి సాయికుమార్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యేను కలిశారు. తమ సమస్యలను పరిష్కరించి న్యాయం చేయాలని వినతిపత్రం అందజేశారు. సీఎం కేసీఆర్ దృష్టికి సమగ్ర శిక్షా ఉద్యోగుల సమస్యలను తీసుకువెళతామని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో సమగ్ర శిక్షా ఉద్యోగులు కిషన్, షేక్ అహ్మద్, శైలజ, మల్లేశ్, శ్రీరాములు, రతన్, రమేశ్, మంజుల, స్వప్న, జరీన తదితరులు ఉన్నారు.

బదిలీల్లో పారదర్శకత ఏదీ?

తలకొండపల్లి: ఉపాధ్యాయ బదిలీల ధ్రువపత్రాలను సక్రమంగా పూరించాలని పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు గోవర్ధన్‌యాదవ్ అన్నారు. ఉపాధ్యాయ బదిలీలకు సంబంధించి సూచనలు, సలహాలు తీసుకోవాలని కోరారు. మండల కేంద్రంలోని గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఉపాధ్యాయుల సీనియార్టీ జాబితాల్లో, వితంతువు, వికలాంగులు తదితర లిస్టుల్లో తప్పులంటే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. బదిలీల్లో పారదర్శకత పాటించడం లేదన్నారు.

చంద్రధనలో మెగా హెల్త్‌క్యాంపు

తలకొండపల్లి: మండల పరిధిలోని చంద్రధనలో ఆమనగల్లు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఎంజేఎఫ్ శంకరయ్య జ్ఞాపకార్థం ఈ నెల 19న మెగా హెల్త్ క్యాంపును నిర్వహిస్తున్నట్లు లయన్స్ పీఆర్‌ఓ పాషా గురువారం తెలిపారు. ఉదయం 9 గంటలకు నిర్వహించనున్న శిబిరంలో దీర్ఘకాలిక, తాత్కాలిక రోగాలతో పాటు బీపీ, షుగర్, థైరాయిడ్, అస్తమా, కీళ్ల నొప్పులు తదితర వ్యాధులను పరీక్షించి మందులను ఉచితంగా పంపిణీ చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు. పరిసర ప్రాంత గ్రామాల ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.

'విజయభేరి' మోగిద్దాం

డీసీసీ అధికార ప్రతినిధి శ్రీనివాస్‌రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న శ్రీనివాస్‌రెడ్డి

కడ్తాల్: తెలంగాణ ప్రజల చిరకాల స్వప్నమైన, ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేసిన ఏఐసీసీ నాయకురాలు సోనియాగాంధీ రుణం తీర్చుకుందామని, వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపిద్దామని డీసీసీ అధికార ప్రతినిధి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఈ నెల 17న తుక్కుగూడలో జరిగే కాంగ్రెస్ పార్టీ విజయభేరి సభను విజయవంతం చేయాలని కోరుతూ, మండల కేంద్రంలో పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులతో గురువారం ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో పార్టీ అధికారంలోకి రాగానే రైతులకు రూ.2లక్షల రుణ మాఫీతో పాటు, రూ.5లక్షలతో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, నిరుద్యోగులకు ఎక కాలంలో 2లక్షల ఉద్యోగాలు, నిరుద్యోగ భృతి నెలకు రూ.4 వేలు, రైతులకు గిట్టుబాటు ధర, రూ.5 లక్షలతో ఆరోగ్య శ్రీ పథకాలు అందించడం జరుగుతుందని తెలిపారు. విజయభేరి సభకు పెద్ద సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు. సమావేశంలో కోఆప్షన్ సభ్యుడు జహంగీర్‌బాబా, సింగిల్‌విండో డైరెక్టర్ వెంకటేశ్, మాజీ ఎంపీటీసీ లక్ష్మయ్య, పట్టణ అధ్యక్షుడు రాంచందర్ నాయక్, నాయకులు మల్లేశ్‌గౌడ్, యాదయ్యగౌడ్, సత్యం యాదవ్, శ్రీను, బోసు రవి, భానుకిరణ్, శ్రీకాంత్, రమేశ్ ఉన్నారు.

బీజేపీ అధికారంలోకి రావడం ఖాయం

పార్టీ సీనియర్ నాయకుడు ఆచారీ



సమావేశంలో మాట్లాడుతున్న ఆచారీ

కడ్తాల్: వచ్చే ఎన్నికల్లో రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమని ఆ పార్టీ సీనియర్ నాయకుడు ఆచారీ ధీమా వ్యక్తం చేశారు. పల్లెపల్లెన బీజేపీ- ఇంటి ఇంటికి ఆచారి అనే కార్యక్రమాన్ని గురువారం మండలంలోని కర్కల్‌పహాడ్, నార్లకుంటతండాల్లో నిర్వహించారు. పరిసర ప్రాంతాల్లో జరుగుతున్న మైనింగ్ కారణంగా వ్యవసాయ బోర్లు, ఇళ్లు దెబ్బతింటున్నాయని తండా వాసులు ఆయన దృష్టికి తెచ్చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రైతులు, పేదల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తోందని తెలిపారు. రాష్ట్రంలో బీఆర్‌ఎస్ ప్రభుత్వం, ప్రజా సంక్షేమాన్ని విస్మరించిందని, మాయా మాటలతో ప్రజలను మభ్యపెట్టి పాలన సాగిస్తోందని విమర్శించారు. బీఆర్‌ఎస్ పార్టీ ప్రజా వ్యతిరేక విధానాలతో ప్రజలు విసిగిపోయారని పేర్కొన్నారు. బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి వీరయ్య, బీజేపీ మండల అధ్యక్షుడు మాన్యనాయక్, నాయకులు మోహన్ రెడ్డి, భగీరథ్, సాయిలాల్ ఉన్నారు.

ప్రజల దాహార్తి తీర్చేందుకే మిషన్ భగీరథ

చీఫ్ ఇంజినీర్ చంద్రమౌళి

కడ్తాల్: ప్రజల దాహార్తి తీర్చేందుకే రాష్ట్ర ప్రభుత్వం మిషన్ భగీరథ పథకం ప్రవేశపెట్టిందని ఆ పథకం చీఫ్ ఇంజనీర్ చంద్రమౌళి అన్నారు. గురువారం మండల కేంద్రంలో మిషన్ భగీరథ నీటి సరఫరాను గ్రామ సర్పంచ్ లక్ష్మీనర్సింహారెడ్డితో పాటు సంబంధిత అధికారులతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా చంద్రమౌళి మాట్లాడుతూ ఈ పథకం ద్వారా రాష్ట్రంలో తాగునీటి సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకుంటునట్లు తెలిపారు. కడ్తాల్‌కు ప్రతిరోజు 4.8 లక్షల లీటర్ల నీటిని అందిస్తున్నామని తెలిపారు. ప్రజా అవసరాల నిమిత్తం అదనంగా మరో లక్ష లీటర్ల నీటి ట్యాంకును అందుబాటులోకి తీసుకురావడం జరుగుతుందన్నారు. ట్యాంకుకు సంబంధించి నివేదిక అందజేయాలని అధికారులను ఆదేశించారు. నీటి సరఫరాలో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఎల్‌ఎన్‌రెడ్డి, సూపరిండెంట్ ఇంజనీర్లు వెంకటరమణ, ఆంజనేయులు, ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ రాజేశ్, డివిజనల్ ఇంజనీర్లు మోహన్‌రెడ్డి, సందీప్, అసిస్టెంట్ ఇంజనీర్లు దీరజ్, జాహ్నవి, స్థానిక నాయకుడు అశోక్ ఉన్నారు.

స్వచ్ఛ సర్వేక్షణ్ గ్రామీణ్ అవార్డుకు ఎంపిక

కడ్తాల్: జిల్లా స్థాయి స్వచ్ఛ సర్వేక్షణ్ గ్రామీణ్ అవార్డుకు కడ్తాల్ మండల కేంద్రం ఎంపికైందని స్థానిక సర్పంచ్ లక్ష్మీనర్సింహారెడ్డి తెలిపారు. ఉత్తమ గ్రామాలను జనాభా ప్రాతిపాదికన ఎంపిక చేశారు. 0- 2 వేల లోపు జనాభా, 2-5 వేల లోపు, 5 వేల కుపైగా జనాభా ఉన్న గ్రామాలను మూడు కేటగిరిలుగా విభజించి అవార్డును ప్రకటించారు. ఈ మేరకు గురువారం రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహించే కార్యక్రమంలో మంత్రి సబితారెడ్డి, గ్రామ పంచాయతీ కార్యదర్శులకు, గ్రామ సర్పంచ్‌లకు ప్రశంస పత్రాలు అందజేశారని సర్పంచ్ తెలిపారు.

జగన్‌కు సత్కారం

ఆమనగల్లు: మండల కాంగ్రెస్ అధ్యక్షుడిగా నియమితులైన జగన్‌ను నాగర్‌కర్నూల్ పార్లమెంటు నియోజకవర్గ కాంగ్రెస్ ఎన్నికల ఇన్‌చార్జి మోహన్‌జీ సత్కరించారు. గురువారం కల్వకుర్తి అసెంబ్లీ నియోజకవర్గ పార్టీ ముఖ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యుడు శ్రీనివాస్‌గౌడ్, ఉపాధ్యక్షుడు చెరకు సుధాకర్, కల్వకుర్తి, ఆమనగల్లు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు విజయ్‌కుమార్‌రెడ్డి, నర్సింహా, నాయకులు కృష్ణానాయక్, శ్రీనివాస్‌రెడ్డి, శేఖర్, కానుగుల దశరథం, శ్రీకాంత్, ఫరీద్ తదితరులు పాల్గొన్నారు.